ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

దాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులను ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు


ఆత్మకూరు(ఎం): రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


యాదగిరిగుట్ట రూరల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ బీమగాని రాములు


భువనగిరిటౌన్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అమరేందర్‌గౌడ్


రామన్నపేట : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


చౌటుప్పల్ : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


భూదాన్‌పోచంపల్లి : ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీ విద్యార్థులు


మోత్కూరు : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ యాదయ్య


అడ్డగూడూరు : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినిలు


రాజాపేటలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


గుండాల : ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


భువనగిరి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు


వలిగొండ మండలం పులిగిల్లలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్


ఆత్మకూరు(ఎం) : గురువులను సన్మానిస్తున్న బ్రిలియంట్ స్కూల్ చైర్మన్ పూర్ణచందర్‌రాజు


రామన్నపేట : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


బొమ్మలరామారం : సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినిలు


తుర్కపల్లి : ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు


ఆలేరురూరల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జనగాం ఉపేందర్‌రెడ్డి


బీబీనగర్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ సుధాకర్


మోటకొండూర్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు

క్లుప్తంగా

సమన్వయంతో పనిచేయాలి

భువనగిరి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి , జెడ్పీటీసీ బీరు మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్ల రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేష్, ఎంపీటీసీలు కల్పన, ఉడుత శారద, కంచి లలిత, కొండల్‌రెడ్డి, పాశం శివానంద్, సర్పంచ్‌లు చిందం మల్లికార్జున్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, సురేష్, మురళీ, కల్పన, మంజు నాయక్, మంజులు, సైదులు పావని పాల్గొన్నారు.

కనీస వేతనాల చట్టాన్ని సవరించాలి

భువనగిరి : కనీస వేతనాల చట్టాన్ని సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దయ్యాల నర్సింహ్మా, అన్నంపట్ల కృష్ణ, పల్లెర్ల అంజయ్య, ఎల్లయ్య, యాదగిరి, కిషన్, భిక్షపతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు చెల్లించాల్సి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, వసంత, బుచ్చమ్మ, సంధ్య, లక్ష్మీ, లలిత, అనసూయ, రామాంజ, కృష్ణవేణి, అండాలు సరిత రజిత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక


పార్టీ కండువాలు కప్పుతున్న చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కడ్తాల శంకరయ్య, మల్లయ్య, బొంతు యాదయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కో–ఆర్డినేటర్ గూడూరు వెంకట్‌రెడ్డి, జింకల మారయ్య, చాపల నర్సింహ, సంజీవరెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేత

ఆలేరురూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులకు మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ మోగులగాని మల్లేషం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కట్టెగుమ్ముల విద్యాసాగర్, మల్లేషం, దారెడ్డి శేఖర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్, జూకంటి అనిల్ పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు విస్తరిస్తాం

రాజాపేట : బీర్ల ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తామని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ కులస్తులకు వృత్తి పరికరాల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అంబబాయి, నాయకులు సురేందర్ రెడ్డి, బాలరాజుగౌడ్, రాంజీ నాయక్, నరేష్, మేడిశెట్టి సురేందర్, రంగ నరేష్, బాలమల్లేశం, సత్యనారాయణ, సుధాకర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని ధర్నా

తుర్కపల్లి : మాలల స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ పలువురు నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తహసీల్దార్ దేశ్యా నాయక్ శ్మశానవాటిక స్థలాన్ని సర్వే చేయించి హద్దురాళ్లు చేయిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో బండారి యాదగిరి, అరిగె మహిపాల్, వెంకటస్వామి, ఆశోక్, చంద్రమౌళి, శ్రీనివాస్, చుక్కయ్య, లక్ష్మి, జంగమ్మ, లక్ష్మీనర్సమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ అండ్ ఫేర్‌వెల్ డే వేడుకలు


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ అండ్ ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్, కళాశాల కరస్పాండెంట్ మల్లేశం, ప్రిన్సిపల్ వెంకటరాజు, వైస్ ప్రిన్సిపల్ సంపత్ కుమార్ ఉన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టులు చేయిస్తారా?


సమావేశంలో మాట్లాడుతున్న రజినికుమారి

మోత్కూరు: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారిని అక్రమ అరెస్టులు చేయిస్తూ, పోలీసు కేసులు బనాయింపజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి రజినికుమారి ఆరోపించారు. మంగళవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నాటి ప్రభుత్వంపై ప్రశ్నించకుండా, పోరాడకుండా ఉద్యమ నాయకుడివి ఎలా అయ్యావని గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రశ్నించారు. అరాచక, అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారు 50 వేల మాదిగ సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారని, వీరిపై దాడులు, దౌర్జన్యాలు చేయిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పర్యటనలో ప్రతిపక్షాలు ప్రశ్నించొద్దా? ప్రశ్నిస్తే నేరమా అని అన్నారు. 2004 నుంచి 2023 వరకు తుంగతుర్తి నియోజకవర్గంతోనే తన రాజకీయ జీవితం ముడిపడి ఉందని తెలిపారు. తాను తుంగతుర్తి నియోజకవర్గ ఆడ బిడ్డనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, కార్యదర్శి సజ్జనం మనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, నాయకులు నోముల వెంకన్న, జినుకల మల్లయ్య, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న వీరేశం

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 10వ తేదీలోగా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పసుపునూరి వీరేషం, చెక్క వెంకటేష్, రాచకొండ జనార్దన్, ఎక్బాల్, సలీం, జహంగీర్, బెజాడ కుమార్, వెంకటేష్, పాల్, చంద్రశేఖర్, సత్యం, రవి, నరసింహ, వెంకటేష్, కృష్ణ, ఖదీర్, జగన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

యాదవ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడిగా చిరంజీవి

భువనగిరి : అఖిల భారత యాదవ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నక్కల చిరంజీవి నియమిస్తూ మంగళవారం యువజన రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల సత్యం, గుండబోయిన అయోధ్య యాదవ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాంరెడ్డి పాల్గొన్నారు.

మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి: మేరు సంఘం మండల కమిటీని మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. సంఘం మండల అధ్యక్షుడిగా ఆదిమూలం సురేశ్, ఉపాధ్యక్షుడిగా మంతపురి నరేశ్, జిల్లా సలహాదారుడిగా ఆదిమూలం వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా కీర్తి నర్సింహులు, కోశాధికారిగా సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడిగా మంతపురి జానయ్య, ఉపాధ్యక్షులుగా రామచంద్రం, కీర్తి, సందీప్, కీర్తి నాగేశ్, కార్యదర్శులుగా ఆదిమూల వెంకటేశం, మంతపురి హరీష్, కీర్తి రమేశ్, మంతపురి వెంకటేశం, మహేష్, సహాయ కార్యదదర్శిగా డీకొండ శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా నర్సింగ్‌రావు, కీర్తి వెంకటస్వామి, గల్ల నాగభూషణం, మంతపురి గిరిష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజప్ప, భాస్కర్, నర్సింహ, భాస్కర్, వినయ్ పాల్గొన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

సంస్థాన్ నారాయణపురం: అర్హులకే దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గాలిబ్‌రోషన్, బాలకృష్ణ, గుండమల్ల మల్లేష్, సైదులు, కృష్ణ, ధనరాజ్, యాదయ్య ఉన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

యాదగిరిగుట్ట: పట్టణంలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా బత్తిని మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కందోజు రవికిరణ్ చారి, కోశాధికారి మల్ల గణేష్ ,ఉపాధ్యక్షులుగా నగేష్, బసవరాజు, సహాయ కార్యదర్శిగా చుక్కల రాజు, ఒగ్గు శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా స్వర్గం శివ, గుజ్జ నరేష్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో బీమిడి మాధవరెడ్డి, యామల్‌రెడ్డి, కుమారస్వామి, పందిరి రమేష్, నర్సింహచారి పాల్గొన్నారు.

మైనార్టీబంధు చెక్కుల పంపిణీ

మోత్కూరు : మండలంలోని ఐదుగురు ముస్లింలకు మంజూరైన మైనార్టీ బంధు చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తిరుమలగిరిలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కె.సోంమల్లు, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, అయాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన షమీమ్ ఉన్నీసాబేగంకు మంజూరైన మైనార్టీ బంధు చెక్కును మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎస్కే జహంగీర్, అరవింద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాల్వ పనులు పూర్తి చేయిస్తా : ఎమ్మెల్యే


ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం వలిగొండ మండలం గోకారం చెరువువద్ద గల కాల్వ తూములను , సర్నేనిగూడెం శివారులో కాల్వలో నీటి ప్రవాహన్ని పరిశీలించారు. కాల్వలో పేరుకు పోయిన గుర్రపుడెక్కను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, పోతరాజు సాయి, బందెల రాములు, బద్దుల రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, పున్న వెంకటేశం, సల్ల సత్యప్రకాష్, ఆవుల నరేష్, సుధాకర్‌రెడ్డి, మన్సూర్‌అలీ ఉన్నారు.

ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

గుండాల : ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరులో మూడోసారి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి 60 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దార సైదులు, సంగి బాలకృష్ణ, నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకన్న, సంగి వేణుగోపాల్, నాగరాజు, యాకరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

యాదగిరిగుట్ట: ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన మల్లెల సిద్దులు, మాజీ సర్పంచ్ దంతూరి యాదగిరి, లింగరాజుపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావటి నర్సింహ, అంబోజు మంగమ్మ, శ్యామల ముత్తయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, జిల్లా రైతు బంధు డైరెక్టర్ కొరె భిక్షపతి, పంజాల వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, గడ్డం దశరథగౌడ్, మేడి వెంకటేష్, మాజీ సర్పంచ్ దంతూరి వెంకటేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం


సంస్థాన్ నారాయణపురం: అల్లందేవి గ్రామంలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనిగల నర్సింహ్మా, ఉప్పలపల్లి భాలకృష్ణ, గంగదేవి భిక్షపతి, లింగస్వామి, మారయ్య, నర్సిరెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

బొమ్మలరామారం : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బ్రహ్మాచారి, లక్ష్మయ్య, పున్నమ్మ, ఎల్లయ్య, కుమార్, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

గుండాల : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ జ్వాలాకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు పోతరబోయిన సత్యనారాయణ, ఎండీ.ఖలీల్, అంజయ్య, సైదులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకునేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని సీతావానిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటెద్దు శ్రీకాంత్, ఒంటెద్దు అంజి, కుమార్, సాయి, రాజు, శేఖర్, శివ, బాలరాజు, లింగస్వామి, శంకర్, రాజు, సురేశ్, శివకృష్ణలు కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి గునిగంటి మల్లేశ్, వెంకటేశ్, రమేశ్‌గౌడ్, కిరణ్, బాలకృష్ణ, శ్రీనివాస్, బాలరాజు, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

భువనగిరి : వలిగొండ మండలంలోని గోపరాజుపల్లిలో మంగళవారం పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవీ శ్యామ్ సుందర్ రావు సహకారంతో మంచి నీటి క్యాన్లను పంపిణీ చేశారు. అనంతరం ఢిల్లీలో నిర్మించనున్న అమృత వాటిక నిర్మాణానికి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, రాచకొండ కృష్ణ, ఎలిమినేటి వెంకటేష్, యాస ఆయిల్ రెడ్డి, ఆనంద్, శేఖర్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఆలేరురూరల్ : గణేశ్ ఉత్సవాలను ప్రశాతంగా జరుపుకోవాలని సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై వెంకటశ్రీను అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుండాల : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ యాకన్న అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశాలో వివిధ పార్టీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. మంగళవారం రాజకీయ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, కార్యదర్శలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


పార్టీలో చేరిన వారితో గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆకుతోటబావి తండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వినోద్ నాయక్, శ్రీశైలం, కోటేశ్వర్, కార్తీక్, మహేష్, ప్రవీణ్, కళ్యాణ్, నరేందర్ ఉన్నారు.

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త యంజాల సురేష్ మృతి చెందాడు. ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగూడూరు నారాయణరెడ్డి మంగళవారం సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, వినయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

మోత్కూరు : వచ్చే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే తన అనుచరులతో ప్రతిపక్ష నాయకులపై ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దాడులు చేయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగేందర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కు దళితులే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు మేలు


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్ఎస్‌పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన పెయింటింగ్ యూనియన్ సభ్యుడు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాపురం రమేష్, శ్రీనివాస్, సైదులు, శివ, జావెద్, రామలింగం, ప్రభాకర్‌రెడ్డి, లింగస్వామి, మల్లేశం, అంజయ్య, జంగయ్య, సత్తయ్య, వినోద్, ఫణింద్ర, నయీమ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

గుండాల : కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బూత్ లెవల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగుర వేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫొద్దీన్, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, సిరాజుద్దీన్, చిందం ప్రకాష్ పాల్గొన్నారు.